**Workshop on Emergency Toxicology Management conducted by Department of Forensic Medicine & Toxicology, AIIMS Bibinagar, Hyderabad**



# విష ప్రభావాన్ని గుర్తించి వైద్యం అందించాలి

- ఫెడరేషన్ ఆఫ్ అగ్రి వాల్యూ చైన్ మాన్యుఫ్యాక్చరర్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ చైర్మన్ సాగర్ కౌశిక్

బీబీనగర్, ఏప్రిల్ 7 : పరిశ్రమల్లో వాడే రసాయనాలు, పాము కాట్లు, పురుగు మందులతో మనిషికి అత్యవసర వైద్య పరిస్థితి ఏర్పడితే సరైన వైద్యం అందించి కాపాడాలని ఫెడరేషన్ ఆఫ్ అగ్రి వాల్యూ చైన్ మాన్యుఫ్యాక్చరర్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ చైర్మన్ సాగర్ కౌశిక్ అన్నారు. ఎయిమ్స్, ఎఫ్‌పీఎంఈ, యూపీఎల్ లిమిటెడ్ సంయుక్తంగా అత్యవసర టాక్సికాలజీ నిర్వహణకు సంబంధించి ఆరోగ్య, వైద్య నిపుణులు, అనస్తీషియన్లు, జనరల్ ప్రాక్టీషనర్లు, పీడియాట్రీషియన్లు, ఫార్మకాలజిస్టులు, మెడికో లీగల్ నిపుణులకు మండలంలోని బీబీనగర్ ఎయిమ్స్‌లో గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి సీఎస్ఐఆర్ సీనియర్ సైంటిస్ట్ షలీంద్ర ప్రతాప్‌సింగ్, టాక్సికాలజిస్టు, అహ్మదాబాద్, గుజరాత్ జాయింట్ సెక్రటరీ ఆఫ్ ఐఎస్‌టీ డాక్టర్ ఆషిమా శర్మ, నిమ్స్ ప్రొఫెసర్ ప్రగ్నేశ్ పర్మార్, ఎయిమ్స్ అడిషనల్ ప్రొఫెసర్లు, డాక్టర్ సంధ్యా కుల్‌శ్రేష్ఠ, ఫార్మా కన్సల్టెంట్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పీహెచ్‌సీ లేదా అత్యాధునిక వైద్య సదుపాయాలు కలిగిన ఆస్పత్రుల్లో సైతం రోజూ ఈ తరహా విష రసాయనాల ప్రభావంతో అత్యవసర వైద్యం అవసరమైన కేసులు చూస్తూనే ఉన్నామన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఈ తరహా కేసుల్లో 10-30శాతం మృత్యువాత పడుతుంటే, అభివృద్ధి చెందిన దేశాల్లో 1-5శాతం మాత్రమే ఉంటున్నాయన్నారు. పీఎం చైర్మన్ సాగర్ కౌశిక్ మాట్లాడుతూ భాగస్వామ్య సేవల్లో భాగంగా నూతన సాంకేతికత స్వీకరణ, యాంత్రీకరణ ఉపయోగించడానికి వినియోగదారుల భద్రత, చీడపీడల నియంత్రణ సేవలో పంట భద్రతను సైతం అందిస్తున్నామన్నారు. యూపీఎల్ యాంత్రీకరించిన స్ప్రేయింగ్ సేవలు ఇప్పటికే వినియోగంలో ఉన్నాయని అదనంగా డ్రోన్ వినియోగానికి పరిశీలిస్తున్నామన్నారు.

వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

## రాష్ట్రవ్యాప్తంగా రైతులకు సేవలు

రాష్ట్రవ్యాప్తంగా యూపీఎల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 300 మెషిన్లతో రైతులకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ మెషిన్లతో ఎకరం 8 నిమిషాల్లో రైతులకు ఎలాంటి హాని కలగకుండా స్ప్రే చేయవచ్చు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 30మెషిన్లతో రైతులకు సేవలు అందిస్తున్నామన్నారు. డాక్టర్ తేజస్ ప్రజాపతి మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాల్లో మెడికల్ టాక్సికాలజీని అతి ముఖ్యమైన స్పెషాలిటీగా గుర్తించారని, కాని భారతదేశంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. మెడికల్ టాక్సికాలజీని ఓ నిర్దిష్టమైన విభాగంగా అభివృద్ధి చేయాలని సూచించారు. వైద్య, పారామెడికల్ సిబ్బందికి తక్షణమే శిక్షణ అందించాల్సిన అవసరముందని, డాక్టర్లు సమయానికి విష ప్రభావిత కేసులకు తగిన చికిత్స చేస్తే మరణాలు ఉండవన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రగ్నేశ్ పర్మార్, ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, సూపరింటిండెంట్ నీరజ్ అగర్వాల్, డీన్ డాక్టర్ రాహుల్ నరంగ్ పాల్గొన్నారు.

# విష రసాయనాలపై అవగాహన అవసరం

**బీబీనగర్, న్యూస్‌టుడే:** విష రసాయనాలపై అవగాహన అవసరమని సీఎస్ఐఆర్ సీనియర్ శాస్త్రవేత్త శైలేంద్ర ప్రతాప్ సింగ్ తెలిపారు. గురువారం బీబీనగర్ ఎయిమ్స్‌లో ఫేమ్-యూపీఎల్ సంస్థలు ఎయిమ్స్‌తో కలిసి సంయుక్తంగా నిర్వహించిన 'ఆరోగ్య నిపుణుల కోసం అత్యవసర టాక్సికాలజీ మేనేజ్‌మెంట్' కార్యశాల(వర్క్‌షాపు)ను ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియాతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. రోగులకు సాధారణంగా ఇచ్చే మత్తు మందుల మోతాదు పెరిగితే అది విషంతో సమానమని తెలిపారు. అనంతరం యూపీఎల్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అందిస్తున్న ఆధునిక యంత్రాలపై అవగాహన కల్పించారు.



**బీబీనగర్ ఎయిమ్స్‌లో జ్యోతి వెలిగించి కార్యశాల ప్రారంభిస్తున్న సీఎస్ఐఆర్ శాస్త్రవేత్త శైలేంద్ర, డైరెక్టర్ భాటియా, తదితరులు**

# ‘Toxicology centres must at hosps for pesticide poisoning’

Hyderabad: A toxicology centre is essential in all major hospitals to ensure right treatment for people who have consumed pesticide or exposed to it, experts said at a seminar in the city on Thursday. They also advocated training doctors in identifying different types of pesticide poisoning as in most cases people who end up in the emergency room are either not in a condition to tell or not aware of what they have consumed.

“The doctors fraternity is not trained in identifying pesticide poisoning. The common antidote Atropine is applicable to only one group of compounds, while the rest do not have antidotes. In fact, using it can lead to more complications for Organochlorine poisoning,” said Dr Tejas Prajapati, toxicologist, Ahmedabad Municipal Corporation Medical Education Trust, at a workshop on ‘Emergency Toxicology Management’ organised by the All India Institute of Medical Sciences (AIIMS), Bibinagar.

“Whenever there are patients with a history of pesticide poisoning, doctors are required to inform police who send it to the forensic science laboratory to check the type of pesticide. Often the patients are discharged by the time the pesticide is detected as the whole process is long and the sample is not preserved. There is a need to have a poison detection centre in hospitals,” said Dr Pragnesh Parmar, professor and HoD forensic medicine, AIIMS Bibinagar.

Source link:
https://timesofindia.indiatimes.com/spotlight/the-king-cobra-collection-by-hidesign-protect-the-king-to-save-the-kingdom/articleshow/90639737.cms

# विशेषज्ञों का एम्स, बीबीनगर में विष सूचना केंद्र स्थापित करने का आग्रह

हैदराबाद, 7 अप्रैल (स्वतंत्र वार्ता)। विष विज्ञान विशेषज्ञों, सामान्य चिकित्सकों और फार्माकोलॉजिस्टों ने गुरुवार को यहां अखिल भारतीय आयुर्विज्ञान संस्थान (एम्स), बीबीनगर जैसे शीर्ष रेटेड संस्थानों में जहर सूचना केंद्र स्थापित करने की आवश्यकता पर जोर दिया और सरकारी और निजी अस्पतालों में जहर की आपात स्थिति के साथ चिकित्सा पेशेवरों और पैरामेडिक कर्मचारियों को इसके लिए प्रशिक्षण प्रदान करने का आग्रह किया।

एम्स, बीबीनगर द्वारा फेडरेशन फॉर एग्री-वैल्यू चेन, मैन्युफैक्चरर्स एंड एक्सपोर्टर्स (फेम) और यूपीएल लिमिटेड के सहयोग से स्वास्थ्य पेशेवरों के लिए आपातकालीन विष विज्ञान प्रबंधन पर एक अनूठी कार्यशाला में, विशेषज्ञों ने कहा कि विभिन्न के बारे में आम जनता को विषाक्तता के प्रकार के बारे में जागरूक करने की आवश्यकता है।

डॉ. नरेंद्र जेना, डायरेक्टर, इंस्टिट्यूट ऑफ इमरजेंसी मेडिसिन, मीनाक्षी मिशन हॉस्पिटल, मदुरै और प्रेसिडेंट, इंडियन सोसाइटी ऑफ टॉक्सिकोलॉजी ने कहा कि डॉक्टरों और पैरामेडिकल स्टाफ को जहरीली आपात स्थिति से निपटने के लिए प्रशिक्षित करना बेहद जरूरी है। हमें किसी अज्ञात विषाक्तता आपात स्थिति से निपटने के लिए एक प्रोटोकॉल बनाने पर विचार करने की आवश्यकता है।

विशेषज्ञ मेडिकल टॉक्सिकोलॉजिस्ट, डॉ. तेजस प्रजापति ने बताया कि भारत के विपरीत, विकसित देशों में मेडिकल टॉक्सिकोलॉजी एक मान्यता प्राप्त विशेषता है और आगे कहा कि विषाक्तता के प्रबंधन के लिए अभी भी पुराने तरीकों का उपयोग किया जा रहा है। चिकित्सा विष विज्ञान को एक विशिष्ट विषय के रूप में विकसित करना होगा क्योंकि कोई भी एक चिकित्सा विषय मानव विष विज्ञान के विशाल विषय पर पूरी तरह से दावा नहीं कर सकता है। डॉ. प्रग्नेश परमार, प्रमुख, फॉरेंसिक मेडिसिन और टॉक्सिकोलॉज विभाग, एम्स, बीबीनगर, डॉ शैलेंद्र प्रताप सिंह, वरिष्ठ वैज्ञानिक सीएसआईआर-भारतीय वि विज्ञान अनुसंधान संस्थान, सा कौशिक, अध्यक्ष, फेम, आशिमा शर्मा, प्रोफेसर, वि इमरजेंसी मेडिसिन, निम्स व अ मौजूद रहे।